# యేసు యొక్క యూదుల/అన్యుల సంఘము

## (Jesus's Jew/Gentile Church)

### ఉపోద్ఘాతము

అపొస్తులుల కార్యములలోని వృత్తాంతములలో యేసు తన సంఘములను కట్టుట మరియు తన సువార్తీకరణలో సంఘ సభ్యుల యొక్క కార్యక్రమములను నడిపించుట ఎంత దగ్గరగా చేసినాడో గుర్తించుటకు ఎక్కువ ధ్యానించవలసినఅవసరం లేదు. అయినప్పటికి, పరలోకమునుండి భూమిపై మన రాజు ఎలా పరిపాలిస్తున్నాడో దృష్టించుటకు మన ఊహాను తీవ్రముగా ఉపయోగించవలసిన అవసరం ఉన్నది. ప్రతి వ్యక్తి ఊహాశక్తి అనుగ్రహింపబడియున్నాడు. మనము దేవుని వాక్యము వినగలము; అయినప్పటకి, మనము విన్నదానిలో విశ్వాసము కలిగిఉండుటకు, వృత్తాంతములోని దృశ్యమును మనము దృష్టించకపోయినట్లయితే, విశ్వాసము కలిగియుండు విధా నములో మనము అవగాహనను పొందలేము.

మొదట, ప్రత్యేక వృత్తాంతమును స్పష్టముగా అర్థము చేసికొనుటకు మనము చదువుతాము. తరువాత మనము చదివిన దానినిగూర్చి మన మనస్సులో ఒక చిత్రమును రూపొందించుకొంటాము. దీనికి ఆలోచన లేక ఒక వేళ లోతైన ధ్యానము కావలసి ఉంటుంది. అప్పుడు మనము దృష్టించిన దానిలో, ఒకటి అంతకన్న ఎక్కువ సహజ అవసరతల కొరకు తృప్తి పొందుదమన్న నిరీక్షణ ఎలా ఉంటుందో చూస్తాము. మనము చదివినది మన సహజ అవసరతలు కొన్నిటిని ఎలా తృప్తిపరుస్తుందో ఒక పద్ధతిని మనము చూడలేకపోయినట్లయితే, మనలను మనము విశ్వాసమునకు అప్పగించుకొనలేము. మనము నమ్మవచ్చును కాని విశ్వాసము కలిగి ఉండము. విశ్వాసుమనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజ స్వరూపమైయున్నది (హెబ్రీ. 11:1). మనము విశ్వాసము కలిగియున్న తరువాత, దేవుని వాక్యము నుండి మనము ఏమి విన్నామో దానికి మన జీవితాలు అనుసందానించ బడతాయి. మనమ ఆ కథలో ఉన్నాము. మనము విశ్వాస ద్వారము ద్వారా దానిలో ప్రవేశించినాము. తలుపు తెరువ బడవలెనంటె, దేవుని వాక్యమును సూత్రప్రాయముగా చదువ వలసిన అవసరం ఉన్నది.

దయచేసి మొదటి భాగము, మూడవ పాఠము "ఒక వృత్తాంతమును చదవడ మెలా?"ను మరల చూడండి. లూకా కథలో యేసు కథానాయకుడు మరియు ఆయన పని తన మరియు క్రైస్తవుల తండ్రి యొక్క చిత్తమును నెరవేర్చుట. పరలోకములో నెరవేర్చబడుతున్నట్లు, భూమి మీద ఎక్కడ దేవుని చిత్తము నెరవేర్చబడుతూ ఉంటుందో, అక్కడ మనము దేవుని రాజ్యమును కనుగొంటాము. యేసు అపొస్తులులకు దేవుని రాజ్యమును గూర్చి బోధించి, దానిలోని పౌరుల యొక్క నిత్యజీవ లక్షణములను వారికి చూపినాడు (1 యోహాను 1:1-4). అయితే ఇంకా భూమిమీద దేవుని రాజ్యముపై ఆయన అధికారమును నిర్వహించుటకు, పరిశుద్ధాత్మ యొక్క పూర్తి సహకారము కావలసియుండుట ఆవశ్యకము. యేసు రెండు పాత్రలు నిర్వహిస్తున్నాడు.

**ప్రధానయాజకుడుగా** తన సంఘ సభ్యులకు సేవచేయుట కొరకు యేసు పరలోక ములో దేవుని కుడిపార్శ్వమున ఉండుట అవసరము (హెబ్రీ. 4:14-16; 1 యోహాను 2:1,2). ప్రారంభ సంవత్సరములలో సంఘముపై **ప్రభువుగా** యేసును గూర్చి క్రిందివ్వ బడిన వాక్య భాగము మనకు కొంత అంతర్దృష్టినిస్తుంది.

> *మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయము లోను ఏకత్వము పొంది, సంపూర్ణ పురుషులమగు వరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియ మించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులను గాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశ కులనుగాను నియమించెను.* ఎఫెసీ. *4:11-13*

సంఘములు స్థాపింపబడిన తరువాత ప్రతి సంఘములో పెద్దలు ఎలా నియ మింపబడుతున్నారో మనమర్థము చేసికొనవచ్చును. అయితే, వారు సమాజములో నైతిక ప్రవర్తన కలిగినవారై ఉండాలి మరియు విజయవంతమైన తండ్రులై యుండ వలెను. దయచేసి 1 కొరింథీ 12:4-11, 27-31 చదవండి. పరిశుద్ధాత్మ ద్వారా దేవుడు వారికి జ్ఞాన వివేచనలు దయచేసినాడు.

### పాఠము

**అంతియొకయలోని సంఘము:**

సభ్యుల ప్రవర్తన మరియు వ్యక్తిత్వమును బట్టి పైన చెప్పిన వరములు వారికివ్వ బడలేదు. మన ప్రభువు యొక్క పరిచర్యను వివేచించుట కొరకు అంతియొకయ సంఘము యొక్క సభ్యులు ఉపవాసముండి ప్రార్థించిన ప్రజలైయున్నారు. ప్రభువు రెండవసారి ఆలోచించునట్లుగా వారు ప్రయత్నించలేదు. వారి ఆత్మీయతను అభివృద్ధి పరచుకొనుటకు వారు వేదాంత పాఠశాల తరగతులకు హాజరవ్వవలసిన అవసరతలేక పోయినది. వారి పనితో సంబంధము లేకుండ ప్రతి సంఘ సభ్యుడు ఆత్మీయ నడవడి కను అభివృద్ధిపరచుకొనవలసియున్నది.

బైబిలు విలువైనది కాదని, చదవటం ఎలా అని నేర్చుకొనుటకు ఇది లౌకిక విద్య కాదు. క్రైస్తవ విద్యా విధానమని ఒక స్కూలు తమ్మును తాము ప్రకటించుకొన వచ్చును; అయినప్పటికి అవి లౌకికమైనవే. "బయటకు పిలువబడిన ప్రజల గుంపు"నకు యేసు, ప్రభువు కానట్లయితే, వారు లౌకికులే. నేడు భూమి మీద దేవుని సంఘము మాత్రమే ఆత్మీయ నిర్వహణ. క్రీస్తు

శరీరము కొరకు దైవిక ప్రభుత్వమును అంగీకరించు టకు తిరస్కరించు సంస్థ (నిర్వహణ), "మానవ జ్ఞానము"పై ఆధారపడిన సంస్థ, ఆత్మీయమైనది కాదు. 1 కొరింథీ. 1-4 అధ్యాయములలో కొరింథీయుల సమస్యను చూడండి.

యేసు ప్రభువుగా ఉండి నియమింపబడిన పెద్దలు ఉన్నప్పుడు మనము ఆత్మీయముగా "బయటకు పిలువబడిన" ప్రజలము. యేసు సువార్తీకరణ మరియు సంఘ నిర్మాణపు ప్రాథమిక సంవత్సరములలో, ఆ సంఘటనలో పరిశుద్ధాత్ముడు ఉండవలసిన అవసరం ఉన్నది. నేడు మనము ఆత్మయొక్క మాటలను బైబిలులో కలిగియున్నాము (1 కొరింథీ 2:12,13). పరిశుద్ధాత్ముడు మనతో సహవసించుటకు తగిన ప్రవర్తన ప్రతి క్రైస్తవునిలో ఇంకా లేనట్లయితే, ఆ మాటల యందలి విశ్వాసము ద్వారా జీవించుటకు తగినంతగా ఆయన మాటలను మనము అర్థము చేసికొనలేము (1 కొరింథీ 2:14). క్రైస్తవుల మనస్సాక్షులలో అపరాధమున్నట్లయితే, వారితో పరిశుద్ధాత్ముడు ఉండడు. ఇందుకే దేవుడు మనకు యేసుక్రీస్తు యొక్క యాజకత్వమును ఇచ్చియున్నాడు. ప్రధాన యాజకుడైన యేసు తన సొంత రక్తమును "పాపపరిహారార్థ బలి"గా అర్పించియున్నాడు. పరిపక్వత చెందిన మానవుని యొక్క మనస్సాక్షిలోని దోషారోపణ క్రీస్తు రక్తము ద్వారా మాత్రమే తీసివేయ బడుతుంది (హెబ్రీ. 9:14; 10:1-4).

యూదులకు మరియు అన్యులకు ఇద్దరికి దేవుని రాజ్యమును ప్రకటించుటకు అంతియొకయలోని సంఘము సిద్ధపడి ఉన్నది. పరిశుద్ధాత్మ ద్వారా యేసు "నేను బర్నబాను సౌలును పిలిచిన పని కొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను" (అపొ. కార్య. 13:2). లూకా క్రియల ప్రకారము, అన్యులకు అపొస్తలుడుగా అపొస్తలుడైన పౌలు ప్రధాన పాత్రను తీసికొనబోతున్నాడు (అపొ. కార్య. 9:15,16; రోమా 11:13). దయచేసి, మూడవ భాగము, నాలుగవ పాఠము; నాలుగవ భాగము, ఏడవ పాఠమును చూడండి.

యూదులు/అన్యులు నేపద్యము గల సభ్యులున్న ఈ క్రొత్త సంఘములలో ఏమి జరుగుతుందో అర్థము చేసికొనుట కొరకు ఈ పాఠము ఉద్దేశించబడినది. సంఘములకు పౌలు వ్రాసిన పత్రికలను మనము పునరాలోచన చేయుదుము. గలతీయ ప్రాంతములోని సంఘములకు అతడు వ్రాసినాడు మరియు థెస్సలొనీకయ సంఘమునకు రెండు పత్రికలు, కొరింథీలోని సంఘమునకు నాలుగు పత్రికలు వ్రాసినాడు. క్రొత్త నిబంధనలో మనకు కేవలం రెండు కొరింథీ పత్రికలు మాత్రమే దఖలు చేయబడినవి; అయితే, అతడు మరి రెండు పత్రికలు వ్రాయుటలోని ప్రధాన కారణము మనకు తెలుసు. పౌలు తన మూడవ సువార్త ప్రయాణము చివరిలో కొరింథులో ఉండగా రోమాలోని పరిశుద్ధులకు ఒక గొప్ప పత్రికను వ్రాసినాడు.

రోమాలోని పరిశుద్ధులకు వ్రాసిన ఈ పత్రిక యొక్క గురి, ఆత్మీయ ఇశ్రాయేలుగా యేసు యొక్క సంఘము ఎలా గుర్తించబడినదో సంఘములన్ని అర్థము చేసికొనునట్లు సహాయపడుట (9-11 అధ్యాయములు). భూమి మీది ప్రజలందరూ చేరిన ప్రేమ సహవాసము కొరకు ఇది వేదికను ఏర్పరుస్తుంది (12:9-13; 15:5-9). క్రీస్తు శరీరము నందు వారికివ్వబడిన పాత్రలలో పనిజేస్తు ఉండగా ఈ క్రైస్తవులు వారి శరీరములను సజీవయాగముగా అర్పించుకొనియున్నారు (6:17,18; 12:4-8). రోమాలోని పరిశుద్ధులు కేవలము మంచివారును; సమస్త జ్ఞానసంపూర్ణులును, ఒకరికి ఒకరు బుద్ధి చెప్ప సమర్థులనై యున్నారు (15:14). వారు, యేసు యొక్క సర్వలోకమునకు సువార్త ప్రకటించు జట్టులో విస్తృత పరిచర్యకు సమర్థులైయున్నారు (1:8). జీవించుట కొరకైన వారి గురి ఆదివారము ఉదయపు ఆరాధన కంటె ఎక్కువ చేర్చబడియున్నది.

ఈ పత్రికలను మనము అధ్యయనము చేయుటద్వారా సంఘములలో ఏమి జరుగుచున్నదో దాని సంకీర్ణ దృశ్యమును గాంచుదుము. వారు క్రీస్తు శరీరమువలె పనిజేస్తున్నారు. బైబిలు నిర్వచనము ప్రకారము సంఘమంటె క్రీస్తు శరీరమవుట వలన, మన శరీరములు పనిజేయు విధానములో మనము సంఘములను దృష్టించవలసిన అవసరం ఉన్నది. ఈ దృష్టిలేని ప్రజలు, సంఘమనగా లోక నిర్వచనమునకు అనుగుణ మైన సంఘ దృక్పథము కలిగి ఉంటారు. సంఘము యొక్క లోక దృక్పథము మన మనస్సులలో ఉండవలెనని సాతాను కోరుకొనినాడు.

దేవుని వాక్యము ద్వారా రూపాంతరము చెందిన సంఘము యొక్క దృక్పథము మన మనస్సులలో ఉంచుకొనవలసిన అవసరము క్రైస్తవులకు ఉన్నది (రోమా 12:1,2). ఈ లేఖనములో రూపాంతరము అను మాట "మెటామార్ఫో" అను గ్రీకు మాటనుండి తర్జుమా చేయబడినది. ఈ మాట ఇంగ్లీషులో, పురుగు అందమైన సీతాకొక చిలుకగా ఎలా మారిందో అలా యాదతముగా ప్రతిలిఖించబడినది. అపొస్తలుల కార్యములలో పౌలు సువార్త చేస్తుండగా అతడు వ్రాసిన పత్రికల క్లుప్త పరిశీలన ద్వారా, పాక్షికముగా, ఇప్పుడు మనము సంఘము యొక్క దృక్పథమును "దేవుని జ్ఞానము"తో చూడ ప్రయత్నించుదము.

సంఘములు స్థాపింపబడిన వెంటనే పౌలు గలతీయ సంఘములకు వ్రాసిన పత్రిక నుండి ఇవ్వబడిన కొన్ని వరుసలు ఇక్కడున్నవి (1:6). ప్రతి సంఘ సభ్యుని అంతర్య పురుషని పునరావాసము కొరకు వారి స్వేచ్ఛను ఈ పత్రిక నొక్కి చెబుతుంది. వారు, పౌలు ప్రకటించిన సువార్త ద్వారా "ప్రస్తుత దుష్టియుగము" నుండి రక్షింపబడి యున్నారు (1:4). ఈ లోకరాజ్యము నుండి ప్రజలను రక్షించగల ఒకే ఒక సువార్త, ప్రభువు నుండి పరిశుద్ధాత్మ ద్వారా పౌలు పొంది, ప్రభువు సంఘమునకు పునాదిగా బోధించిన సువార్త మాత్రమే (1:8-12; 1 కొరింథీ. 3:8-10).

వారి నూతన జన్మనందు క్రీస్తుతో కూడ సిలువ వేయబడిన వారి ప్రాచీన స్వభావము నుండి ఈ క్రైస్తవులు రక్షింపబడియున్నారు (2:20; 3:26-29; 5:24-26). వారి నూతన గుర్తింపు, దేవుని కుమారులు మరియు క్రీస్తు ద్వారా అబ్రాహాము యొక్క సంతానముగా వారి కొరకు చేయబడిన వాగ్దానముల యొక్క వారసులు అనునది (3:17,18; 4:4-7). ఇది వారికి, పాపము,

మరణము మరియు మోషే ధర్మశాస్త్రము నుండి స్వతంత్ర ఇచ్చినది (3:23-25; 4:31; 5:1).

క్రీస్తు నందలి వారి స్వాతంత్ర్యముతో వారు వారి జీవితాలను పరిశుద్ధాత్మతో ఐక్యముగా పునరావాసమును ప్రారంభించవచ్చును (3:3-5; 5:16-18). "ఆత్మ పునరా వాసము" యొక్క ఈ ప్రణాళిక గురి "క్రీస్తును నీలో రూపించుట" (4:19; 5:22-25; 6:15). యేసుక్రీస్తు ద్వారా వారిని వారు లెక్కించుకొంటారు, ఆయన యందు జీవ నియమము వహిస్తుంది (6:2-5). వారు జీవము కలిగియుండునట్లు ఒకరికొకరు సహకరించుకొంటారు- ఈ ప్రస్తుత దుష్టయుగము నుండి స్వతంత్రులైనారు (6:1,2,10). ప్రభువు సంఘములోని సంఘ సభ్యుల యొక్క బైబిలు వివరణ ఇది. ఇది ఆత్మీయ ఎదుగుదల ఎందుకంటే దేవుని యొద్ద నుండి వచ్చి మనలో ప్రతి ఒక్కరిలో ఉన్న ఆత్మ లేక అంతరంగ పురుషునికి ఇదే సంభవిస్తుంది (హెబ్రీ. 12:9).

"క్రీస్తునందు దేవుని సంఘము ఏమిటి?" అను మన దృశ్యమునకు థెస్సలొనీ కయలోని బాల్య సంఘమునకు పౌలు వ్రాసిన పత్రిక నుండి మనము కొంత కలుప వచ్చును. సభ్యులు వారికి సువార్త ప్రకటించిన క్రైస్తవులను మరియు ప్రభువును అనుకరిస్తారు. పౌలు ఇలా వ్రాసినాడు:

> *పరిశుద్ధాత్మ వలన కలుగు ఆనందముతో గొప్ప ఉపద్రవమందు మీరు వాక్యము నంగీకరించి, మమ్మును ప్రభువును పోలీ నడుచుకొనినవారైతిరి. కాబట్టి మాసిదోనియాలోను అకయలోను విశ్వాసులందరికిని మాదిరియైతిరి; ఎందుకనగా మీ యొద్ద నుండి ప్రభువు వాక్యము మాసిదోనియా లోను అకయలోను మ్రోగెను; అక్కడ మాత్రమే కాక ప్రతి స్థలమందును దేవుని యెడల ఉన్న మీ విశ్వాసము వెళ్ళడాయెను గనుక, మేమేమియు చెప్పవలసిన అవశ్యకము లేదు.* *1 థెస్స. 1:6-8*

థెస్సలొనీకయలో యేసు కట్టిన సంఘము యొక్క లక్షణములు సువార్తీకరణ, శ్రమపడుట మరియు సంతోషించుట (2:13-15). వారు విగ్రహములనుండి దేవుని వైపునకు తిరిగినప్పుడు పరిశుద్ధ జీవితాలు జీవించినారు (1:9; 4:1-7). సంఘములో ఇతర సభ్యులను వారు ప్రేమించినారు (4:9,10). వారు సమాజము పట్ల గౌరవము కలిగియున్నారు ఎందుకంటె, వారు ప్రశాంతమైన జీవితాలు జీవిస్తూ, సొంత కార్యములు జరుపుకొంటూ మరియు సొంత చేతులతో పనిచేసినారు (4:11,12). వారు అశానిగ్రహము గలవారు, విశ్వాస ప్రేమలు గల పగటి కుమారులునైయున్నారు (5:8).

పౌలు కొరింథునకు వచ్చినప్పుడు ప్రభువు అతనితో దర్శనములో మాట్లాడినాడు:

> *నీవు బయపడక మాటలాడుము, మౌనముగా ఉండకుము. నేను నీకు తోడైయున్నాను, నీకు హానిచేయుటకు నీ మీదకి ఎవడును రాడు; ఈ పట్టణములో నాకు బహుజన మున్నదని పౌలుతో చెప్పగా అతడువారి మధ్య దేవుని వాక్యము బోధించుచు, ఒక సంవత్సరము మీద ఆరునెలలు అక్కడ నివసించెను.* *అపొ. కార్య. 18:9-11*

మనము మొదటి కొరింథీ పత్రిక అని పిలుచు దానిని పౌలు తన మూడవ సువార్త ప్రయాణములో ఎఫెసు నుండి వ్రాసియున్నాడు (16:18). జారులతో సాంగత్య ము చేయవద్దని వారిని హెచ్చరించుటకు ముందు అతడు పత్రికను వ్రాసియున్నాడు (5:9). మనము రెండవ కొరింథీ అను పిలుచు పత్రికకు ముందు పౌలు మరొక పత్రిక వ్రాసియున్నాడు కాని అది మనము కలిగిలేము (2 కొరింథీ. 2:3). అపొస్తలుడుగా తనిచ్చు ఆజ్ఞలకు విధేయులు కావలెనని వారికి బోధించుటకు, సంఘము పట్ల తన ప్రేమను వ్యక్తపరచు ఉద్దేశముతో పౌలు మూడవ పత్రికను వ్రాసినాడు (2:3-11). చివరి పత్రిక (2 కొరింథీ.), పౌలు అపొస్తలత్వమునకు అపకీర్తి తెచ్చు ప్రయత్నము చేస్తున్న "దొంగఅపొస్తలులను" బహిర్గతపరచుటకు వ్రాయబడినది.

ఈ పత్రికల నుండి మనమేరుకొను సమాచారము "ప్రభువు సంఘము ఏమి కాదు" అను శీర్షిక క్రింద ఉండుట మంచిది. అయితే పౌలు ఇంక వారిని "క్రీస్తుయేసు నందు పరిశుద్ధపరచబడినవారై పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడినవారు" (1 కొరింథీ. 1:2; 2 కొరింథీ. 1:1) అని సంబోధించినాడు. క్రీస్తు సంఘము, వారిపాప విషయమైన కొన్ని సంబంధముల నుండి ఎదుగవలసిన అవసరం ఉంది (1 కొరింథీ. 3:1-4). ప్రభువు సంఘ సభ్యులు వారికి సువార్త బోధించిన వారికి శిష్యులు కాదు (1 కొరింథీ. 1:11-13). తన సంఘమును అభివృద్ధి పరచుటకు యేసునకు మానవ జ్ఞానము అవసరము లేదు (1 కొరింథీ. 1:25).

మనకు తెలియజేయబడిన రెండు పత్రికలలో సాంకేతిక పదముగా పౌలు యిర్మియా 9:24 నుండి ఒక వరుసను వికసింపచేసినాడు. "అతిశయించువాడు ప్రభువునందే అతిశయించవలెను" 1 కొరింథీ. 1:31; 3:21; 4:7; 2 కొరింథీ. 5:12; 11:12,18,30; 12:5,6,9.

ప్రభువు సంఘము మానవులందించు జ్ఞానముకంటె ఉన్నత స్థాయి జ్ఞానము పై నిర్మింపబడినది (1 కొరింథీ. 2:4,5,6-9; 3:10,11). ప్రభువు సంఘములో, మత గురువులు, పరిశుద్ధ మనుష్యులు, లేక "బోధకుడు"లాంటి ప్రజలు లేరు. నేడు ప్రపంచమంతట క్రీస్తు సంఘములన్ని "బోర్డులు" పెట్టుకొనిన అనేక సంఘములలో "పుల్ పిట్ బోధకులు," "నిరంకుశ బిషప్"లైనారు. "ఒక బోధకుడు" కంటె "ఆ బోధకుడు" అను మాయ, కొరింథీ విభజన సమస్యనందు దాని వేళ్ళూనుకొని ఉన్నది.

ప్రభువు సంఘము అవినీతిపరుల నివాసము కాదు (1 కొరింథీ. 5:4-6). సభ్యులు, మానవ న్యాయస్థానాలలోని న్యాయవాదుల ఎదుటికి ఒకరిపై ఒకరు తమ వ్యాజ్యమును తీసుకొని రాకూడదు (1 కొరింథీ. 6:1). సంఘము పాత నిబంధన పట్ల భక్తిని కనుపరచకూడదు (2 కొరింథీ. 3:13-14). కలహములు, అసూయలు, క్రోధములు కక్షలు, కొండెములు, గుసగుసలాడుటలు, ఉప్పొంగుటలు, అల్లరులు, చిన్నబుచ్చుటలు ఇవన్నీ ప్రభువు సంఘములో ఉండకూడదు (2 కొరింథీ. 12:20-21).

పైన చెప్పినవన్ని కొరింథీ సంఘములో జరుగుచున్నవి, యేసునకు అది అంగీ కారముగా లేదు. పౌలు ఈ క్రింది హెచ్చరికతో తన చివరి పత్రికను ముగించినాడు.

> *ఈ మూడవసారి నేను మీ యొద్దకు వచ్చుచున్నాను ఇద్దరు ముగ్గురు సాక్షుల నోట ప్రతి మాటయు స్థిరపరచబడవలెను. నేను మునుపు చెప్పితిని; నేనిప్పుడు మీ యొద్ద లేకున్నను రెండవసారి మీ యొద్దనున్నట్టుగానే, మునపటినుండి పాపము చేయు చుండిన వారికిని మిగిలిన వారికందరికిని ముందుగా తెలియజేయునది ఏమనగా, నేను తిరిగి వచ్చిన యెడల కనికరము చూపను. క్రీస్తు నా యందు పలుకుచున్నాడని ఋజువు కోరుచున్నారా? ఆయన మీ యెడల బలహీనుడు కాడు గాని , మీ యందు శక్తిమంతుడైయున్నాడు.* 2 కొరింథీ. 13:1-3

ప్రభువు సంఘము, మన పాపముల కొరకు ప్రభువు సిలువలో పడిన శ్రమలను జ్ఞాపకము చేసికొనుటకు వారములో మొదటి రోజున సమాజముగా కూడుతుంది ( 1 కొరింథీ. 11:17-26; అపొ. కార్య. 20:7). ఇతర కారణములను బట్టి కూడ అది సమాజముగా కూడుతుంది; అయితే, సంఘము 24/7 క్రీస్తు శరీరముగా పనిచేస్తుంది (1 కొరింథీ. 12:27; 14:23). మన ప్రభువును సేవిస్తూఉండగా సంఘము ఆత్మీయ ముగా అభివృద్ధి చెందుతుంది.

## చర్చ కొరకైన ప్రశ్నలు

**ఎ. ఉపోద్ఘాతము.**

1. మన విశ్వాస పంక్తిని నిర్మించుటలో, మానవ జాతి యొక్క ఊహా శక్తి, క్రైస్తవులకు ఏ విధముగా సహాయపడుతుంది?
2. స్తెఫను, దేవుని కుడిపార్శ్వమున యేసును ఎలా చూచినాడో మనము లేఖనములలో చదివినాము. మీరు సువార్త ప్రకటించండి, నేను మీతో ఉంటాను అని యేసు అపొస్తులులకు చెప్పటం మనకు తెలుసు.ఈ వాస్త వాలను మనము కార్యరూపములో ఎలా చూడగలము?
3. ఈ లోకములో దేవుని రాజ్యము ఎక్కడ ఉన్నదో మనమెలా తెలిసికొంటాము?
4. వెళ్ళిపోవుట ద్వారా దేవుని ఉద్దేశములను బాగుగా నెరవేర్చగలనని యేసు చెప్పినాడు. పరలోకములో మరియు భూమిమీద రెండుచోట్ల యేసు క్రైస్తవులకు ఎలా సేవ జేసినాడు?
5. క్రొత్తగా కట్టిన సంఘములలో కొందరు సంఘ సభ్యులను పెద్దలుగా నియమించుట ఎందుకు సాధ్యము?

**బి. పాఠము.**

1. ఆత్మీయ వరములు క్రైస్తవునిలో మార్చునిది ఏమిటి?
2. కొంతమంది ప్రత్యేకమైన ప్రజల గుంపు వారు క్రైస్తవల సమాజములని వారిని వారు ప్రకటించుకొన్నప్పటికి వారు లౌకికగుంపని మనమెలా తెలిసికొంటాము?
3. అతని/ఆమెలో పరిశుద్ధాత్మ సహవాసము లేనట్లయితే, ఆ వ్యక్తిని గూర్చి ఏమి చెప్పబడినది?
4. అన్యుల సువార్తీకరణలో అపొస్తలుడైన పౌలు అపొస్తలుడుగా చురుకుగా కార్యములు నిర్వహించుటకు యేసు పౌలును సిద్ధపరచకముందు ఇశ్రాయేలు లో ఏమి జరుగుచున్నది?
5. పౌలు రోమాకు రాకముందు అపొస్తలుల కార్యముల వృత్తాంతములో చురుకుగా సువార్తీకరణ చేస్తుండగా అతడువ్రాసిన పత్రికల పేర్లు పేర్కొనుము?
6. రోమా పత్రిక వ్రాయుటలో పౌలు యొక్క ప్రధాన ఉద్దేశము ఏమైయున్నది?
7. దేవుని వాక్యము చదువుట ద్వారా వారి మనసులు రూపాంతరము పొందిన సంఘములలో వ్యత్యాసముల జాబితా వ్రాయుము మరియు లోక సంస్కృతి యొక్క మాటలలో ఆ సంఘములేవి?
8. గలతీయులకు వ్రాసిన పౌలు పత్రిక దేనిని నొక్కి చెప్పుచున్నది?
9. వారి "ఆత్మ" లను గూర్చి క్రైస్తవులకు సహాయపడునది ఏది?
10. క్రీస్తునందున్న దేవుని సంఘములన్నిటికి ఏ విధానంలో థెస్సలొనీకయ సంఘము మాదిరియైనది?
11. కొంరింథీలో సువార్త చెప్పుటకు ప్రభువు పౌలును ఎలా ప్రోత్సహించాడు?
12. కొరింథీ సంఘముపై సాతాను దాడిలో, సాతాను ఉపయోగించిన కొంతమంది యూదులను గూర్చిన ప్రత్యేకత ఏమి?
13. ఆత్మీయ ఎదుగుదల సంఘములకు పగటి నియమమని కొరింథీ పత్రిక మనకెలా చూపుతుంది?
14. కొరింథీ పత్రికలంతట పౌలు అభివృద్ధిపరచిన సాంకేతిక పదము ఏమిటి?